## భక్తుల సౌకర్యాలకు ఏలోటు రానివ్వద్దు : ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్18, ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో బుదువారంనాడు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు భక్తుల సౌకర్యాలపై ఏలోటు రానివ్వద్దు అని అన్నారు.సాయంత్రం కార్యలయ భవనములోని సమావేశ మందిరం నందు అన్ని విభాగాల యూనిట్ అదికారులతో మరియు పర్యవేక్షకులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి విబాగం కూడా ప్రణాళికబద్దంగా వ్యవహారించాలన్నారు.ప్రతి ఉద్యోగి కూడా ఇందుకు తనవంతు కృషి చేయాలన్నారు.భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయా విబాగాలను ఆదేశించారు.ముఖ్యంగా క్యూలైన్లలో నిరంతరం మంచినీరు,అల్పాహారాన్ని అందిస్తుండలన్నారు. నడవలేని వారు,దివ్యాంగుల సౌకర్యార్థం విరాళాల కేంద్రం వద్ద మరిన్ని చక్రాల కుర్చీలను అందుబాటులో ఉంచలన్నారు.చక్రాల కుర్చీ ఏర్పాట్లు పొందాలనుకునేవారు ఆన్‌లైన్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఐటి విబాగాన్ని ఆదేశించారు.క్యూకాంప్లేక్స్‌లోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహాణ పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.అదే విధంగా అన్నప్రసాదాల వితరణ కూడా నిర్ధిష్టమైన పద్దతిలో ఉండాలన్నారు.వంటకాలన్ని రుచికరంగా ఉండేటట్లుగా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు.ముఖ్యంగా అన్నప్రసాదవితరణ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండలన్నారు.ప్రతి హాలను కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షన చేయలన్నారు.అందరు కూడా భక్తులతో మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు.ఈ విషయంమై శివసేవలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో ఏఈఓలు హరిదాసు, వేంకటేశ్వరరావు, స్వాములు,పర్యవేక్షకులు శ్రీనివాసరావు, హరికృష్ణరెడ్డి, మల్లిక్‌రాజా,ఆర్.మల్లికార్జున,నాగేశ్వరరావు,దేవిక,ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి భరోసా..

**- సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎన్ఎండి.ఫిరోజ్**

**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :**

పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇస్తున్నారని నంద్యాల జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ అన్నారు. బుధవారం నంద్యాల నియోజకవర్గంలో అనారోగ్యం తో బాధపడుతున్న 20మందికి వైద్యచికిత్సలు పొందేందుకు రూ.17లక్షల చెక్కులను పంపిణీచేశారు. అనంతరం ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ రెండుక్రితం పంపిణీ చేసిన చెక్కులతో కలుపుకొని రూ.37.30లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద బాధితులకు చెక్కులను పంపిణీచేశామన్నారు. కూటమిప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్దిదారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక చొరవచూపుతున్నదన్నారు. నంద్యాల టౌన్, నంద్యాల మండలం, గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేశామని ఫిరోజ్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేసిన రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రులు నారాలోకేష్, రాష్ట్రన్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్‌లకు ఫిరోజ్, ఫయాజ్‌లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులశీశ్వరరెడ్డి, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాలవిశ్వనాథరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## డాబాల్లో.. (కల్తీ) మాయ..!

- హోటళ్లలో నాణ్యత లోపించిన ఆహార పదార్థాలు
- నిల్వ చేసిన పదార్థాలు విక్రయాలు
- కల్తీ నూనెలతో వంటలు
- మచ్చుకైనా కానరాని పారిశుధ్యం
- ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- ఫుడ్ అండ్ సేఫ్టీ, మునిసిపల్ అధికారులు తనిఖీలు చేపట్టాలి



"సమాజంలో నేడు చిన్న పెద్ద తేడా లేకుండా చిరుతిండ్లకు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు ఎలాంటి ప్రభుత్వా నిబంధనలు పాటించకుండా ఆహారం నాణ్యత లోపాలతో తయారు చేయడం, కల్తీ ఆహారపార్థాలు వాడడం, శుభ్రత పాటించకపోవడం తో ప్రజలు అనారోగ్యం పాలు కావడం, వ్యాపారులు నిర్వాహకులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నప్పటికి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి."



( ఫైల్ ఫోటో)

**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 18 ప్రభాతవార్త:**

**- ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..!**

ఎమ్మిగనూరు పట్టణంలో వందల సంఖ్యలో హోటళ్లు, పదుల సంఖ్యలో డాబాలు వెలిశాయి. అయితే ఇందులో స్వచ్ఛమైన పదార్థాలు మచ్చుకైనా కనిపించడం లేదు. చాలా వరకు నిల్వ చేసిన పదార్థాలు విక్రయిస్తున్నట్లు విమర్శలున్నాయి. రోడ్డు పక్కన ఉన్న చిన్న చిన్న హోటళ్ల నుండి డాబాలు, రెస్టారెంట్ల వరకు వంట పదార్థాలకు కల్తీ నూనె వాడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా మాంసాహారాల్లో కల్తీ ఎక్కువగా జరుగుతున్నట్లు భోజన ప్రియులు తెలుపుతున్నారు. ఫ్రిడ్జిల్లో మూడు నాలుగు రోజులు నిల్వ ఉంచిన మాంసాన్ని వాడుతున్నారు. ఈ విషయం



( ఫైల్ ఫోటో)



( ఫైల్ ఫోటో)

తెలియక భోజన ప్రియులు లొట్టలేసుకుంటూ తింటున్న ప్రజల ఆరోగ్యంపై పెద్దఎత్తున ప్రభావం చూపుతున్నాయి.

**- లోపించిన పారిశుధ్యం..!**

డాబాల్లో, హోటళ్లు, రెస్టారెంట్లలోని వంటశాలలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. అధికారులు అడపాదడపా తనిఖీలు నిర్వహించి మిన్నకుండిపోతున్నారు. పట్టణంలో మునిసిపాలిటి అధికారులు కూడ హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాలు, చిన్న చిన్న హోటళ్లపై తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడంతో నాణ్యత లేని ఆహార పదార్థాలను ప్రజలకు అంటగడుతున్నారు. ఎమ్మిగనూరులో 20కి పైగా డాబాల్లో, రెస్టారెంట్లు, వందకు పైగా హోటళ్లు, 200కు పైగా చిన్న చిన్న హోటళ్లు, విధి విధికి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉన్నాయి. ఆర్థిక పరిస్థితిని బట్టి పేద, మధ్య తరగతి ప్రజలు ఫుట్‌పాత్ ఆహార పదార్థాలకే ఆకర్షితులవుతున్నారు. ఇక్కడ..

• వివరాలు 2లో

## వ్యక్తి దారుణ హత్య..!

**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లా కేంద్రమైన నంద్యాలలోని నూనెపల్లి బ్రిడ్జి క్రింద దస్తగిరి అలియాస్ రోగన్న(50) అనే వ్యక్తి దారుణహత్యకు గురయ్యారు. మృత దేహాన్ని పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. తలపై బండరాయితో కొట్టి చంపినట్లు సంఘటనాస్థలంలో ఆనవాళ్లను బట్టి పోలీసులు ప్రాథమిక నిర్ధారణ చేశారు. మృతి చెందిన వ్యక్తి ఎవరు, ఏ ప్రాంతానికి చెందిన వారు, హత్య చేయడానికి కారణాలు ఏమిటన్నది తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎర్ర మట్టి తరలి పోతున్నా.. చలించని అధికారులు..!

**- నిషేదం ఉన్నా.. అమలుకు నోచుకోని ఉత్తర్వులు**

**- యథేచ్ఛగా తరలిపోతున్న గ్రావెల్**

**- సమాచారం ఇచ్చే ఫోన్లు మూగ బోతున్నాయి**



**కోడుమూరు,జూన్ 18, ప్రభాతవార్త ః**

రాష్ట్ర వ్యాప్తంగా ఎర్ర మట్టిపై నిషేదం ఉన్నా ఆ ఉత్తర్వులను అమలుపర్చడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైందనే విషయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. దీంతో అక్కడక్కడ ఉన్న ఎర్రమట్టి కొండలు,చెరువుల్లో ఉన్న ఎర్రమట్టి యథేశ్చగా తరలించడంతో మట్టి మాఫియాల చేతిలో అవి కరిగి పోతున్నడం గమనార్హం. కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామంలో గత రెండు రోజుల నుంచి చిన్నమ్మ చెరువుల్లో జెసీపీలతో గ్రావెల్‌ను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అమడగుంట్ల గ్రామ రైతులు వెంటనే గ్రామానికి చెందిన వీఆర్వోకు,స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు కోడుమూరు పోలీసులకు సమాచారం అందించినా ఆ ప్రాంతానికి అటు వైపు వచ్చిన అధికారుల జాడలే కనిపించక పోవడం శోచనీయం. దీంతో ఆగ్రహం చెందిన రైతులు ఇక్కడ గ్రావెల్‌ను తరలించే వాహనాలు,చెరువును తవ్వే జెసీపీలను సెల్ ఫోన్లల్లో ఫోటోలు తీసి వాటిని సోషల్ మాద్యమాల్లో పోస్టు చేశారు. అడ్డదిడ్డంగా చెరువుల్లో ఎర్రమట్టిని తరలిస్తే తమ పోలాలకు రస్తాలు లేకుండా పోతాయని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఎద్దైతేనేం రైతులంతా సెల్ ఫోన్లలో యథేశ్చగా తరలి పోతున్న గ్రావెల్ సమాచారం వైరల్ కావడంతో కోడుమూరు పోలీసుల నుంచి చలనం రావడంతో .. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని జెసీపీని,ట్రాక్టర్లును అదుపులోకి తీసుకున్నారు. కాగా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన వాహనాలను స్థానిక పోలీసు స్టేషన్‌కు ఇలా తీసుకొచ్చి .. అలా వదిలేయడంతో అమడగుంట్ల రైతులు పోలీసుల చర్యలపై పెదవిరుస్తన్నారు. ఎర్రమట్టి తవ్వకాలపై ప్రభుత్వం నిషేదం ఆ ఉత్తర్వులను లెక్కచేయకుండా అక్రమ మార్గాలకు తెరలేపిన అక్రమార్కులపై ఏ మాత్రమ చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపించడం కొసమెరుపు.

## యోగా ప్రతివ్యక్తి దినచర్యలో భాగం కావాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా**

**ఆళ్లగడ్డ, జూన్ 18,ప్రభాతవార్తః**




రాష్ట్రం 2047 విజన్‌లోని సంతోషం ఆరోగ్యం స్వచ్ఛత గల రాష్ట్రంగా చూడాలంటే ప్రజలకు యోగా మీద అవగాహన కలిగి ఉండాలని అలాగే యోగా ప్రతి ఒక్క వ్యక్తి దినచర్యలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా తెలిపారు. ప్రధమ యోగా గురువు శ్రీ యోగానంద నరసింహ స్వామి అవతరించిన అహోబిలం క్షేత్రంలో బుధవారం యోగాంధ్ర కార్య క్రమం నిర్వహించారు. ముందుగా దేవస్థాన ముద్రకర్త కిడాంబి వేణుగోపాల ఆచార్యులు పూజలు చేసి జిల్లా అధికారులచే జ్యోతి ప్రజల్వన చేశారు. తదుపరి యోగా గురువులచే యోగాసనాల డెమో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ ఈనెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకొనుటకు మన జిల్లాలో 7 లక్షల 60వేల మందితో రిజిష్టర్ నమోదు అయ్యాయని అన్నారు. జిల్లాలో గ్రామ వార్డు సచివాలయాలతో పాటు మండలస్థాయి జిల్లాస్థాయిలలో దాదాపు 5 వేల వేదికల్లో అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించుకోబోతున్నామన్నారు. అందుకోసం మే 21 నుండి జూన్ 21 వరకు యోగా మాసోత్సవంలో భాగంగా 5 వేల మంది యోగా ట్రైనర్లతో యోగా శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. టూరిజం ఆధ్వర్యంలో 5 పుణ్యక్షేత్రాలలో అలాగే ఉద్యోగస్థులతో డెమో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మనదేశంలో పుట్టిన యోగా ప్రపంచంలో 175 దేశాల్లో అవలంబిస్తున్నారంటే యోగాకు ఉన్న ప్రాముఖ్యతను మనం గుర్తించాలన్నారు. జీవితంలో మానసికంగా శారీరకంగా ఎటువంటి అటుపోట్లను ఎదుర్కొనుటకు యోగా మనకు ఎంతో శక్తినిస్తుందన్నారు. ఎల్లప్పుడు బాలెన్స్‌గా ఉండడానికి ఈ యోగా మనకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులతో పాటు ప్రతిఒక్కరు యోగా నేర్చుకొని గ్రామస్థాయి మండలస్థాయి పోటీలలో విజయం సాధించి జిలాస్థాయిలలో పాల్గొని మంచి పేరు సంపాదించాలన్నారు. నెలరోజుల యోగా శిక్షణ కార్యక్రమంలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి అలాగే నేడు అహోబిలం క్షేత్రంలో ఇంత గొప్పగా యోగా డెమో నిర్వహించుటకు సహకరించిన దేవస్థానం వారికి అన్నివిధాల భద్రత విషయంలో సహకరించిన పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఆర్డీఓ విశ్వనాథ్, డిఎం అండ్ హెచ్ఓ వెంకటరమణ, యోగా ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డా.వాణి, ఆళ్లగడ్డ ఎమ్మార్వో జ్యోతిరత్నకుమారి, ఎంపీడిఓ నూర్జహాన్, పిఆర్‌డిఈ వెంకటరెడ్డి, తాలూకలోని వైద్యసిబ్బంది అన్నిశాఖల ఉద్యోగులు, స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిసికెమెరాల సహాయంతో ఈ కేసును సులువుగా చేధించాం..!





**కర్నూలు, జూన్ 18, ప్రభాతవార్త :** 35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు దొంగలించిన నిందితున్ని గోనెగండ్ల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో నిందితుని వివరాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. కర్నూలు, ఎమ్మిగనూరు , గోనెగండ్ల ప్రాంతాలలో బైక్ లు దొంగలిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి ముద్దాయిని పట్టుకోవడాని చర్యలు చేపట్టామన్నారు. గోనెగండ్ల మండలం కు చెందిన కుర్వ వెంకటేష్ నుండి 30 బైక్ లు రికవరీ చేయడం జరిగిందన్నారు. కర్నూలు,ఎమ్మిగనూరు, గోనెగండ్ల, దేవనకొండ , కోడుమూరు , ఓర్వకల్లు తదితర ప్రాంతాలలో 30 ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు ఒప్పుకున్నాడన్నారు. ఆ బైక్ చాసీ నెంబర్ ద్వారా బైక్ లకు సంబంధించిన ఓనర్లకు బైక్ లు అప్పగిస్తామన్నారు. మరో ఇద్దరు బైక్ నిందితులు ఉన్నట్లు తెలిసింది, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. మరిన్ని బైక్ లను కూడా రికవరి చేస్తామన్నారు. చోరి చేసిన బైక్ లను జొన్నగిరి ప్రాంతాలలో పొలాల పనులు చేసుకునే రైతులకు అమ్మివేశాడన్నారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలలో కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మరియు ఎం పీ నిధులు, మున్సిపల్ నిధులతో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడైనా వాట్సాప్, టెలి గ్రాం గ్రూపులలో ఎపీకే ఫైల్స్ వస్తే వాటిని క్లిక్ చేయకూడదు, ఓపెన్ చేయకూడదన్నారు.

## మైనర్‌బాలికపై.. అత్యాచారం కేసులో..

**20సంవత్సరాలు జైలు, రూ.25,000జరిమాన**

**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :**



నంద్యాల జిల్లా వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామానికి చెందిన తెలుగు గంగాధర్ అనే వ్యక్తికి మైనర్ బాలికపై అత్యాచారం కేసులో కర్నూలు జిలా సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్టు బుధవారం 20సంవత్సరాలు జైలు, రూ.25వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. 2022 జూలై 15న ముద్దాయి మైనర్‌బాలికను నమ్మించి మోసం చేసి శారీరక అనుభవించగా కడుపు నొప్పి రావడంతో నంద్యాల ప్రభుత్వఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా గర్భవతి అని తేలడంతో ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి కేసు నమోదు చేశారు. అప్పటి నంద్యాల డిఎస్పి, ఆత్మకూరు ఇంచార్జి డిఎస్పి మహేశ్వరరెడ్డి ఈ కేసును అన్నికోణాల్లో దర్యాప్తు చేసి ముద్దాయి తెలుగుగంగాధర్‌ను అరెస్టు చేసి రిమాండుకు పంపారు. 2023 జూన్ 12న ఈ కేసుకు సంబంధించి అప్పటి డిఎస్పి శ్రీనివాస రావు కర్నూలు జిల్లా సెషన్స్ జడ్జి ఫోక్సోకోర్టు నందు 20మంది సాక్షులతో చార్జ్‌షీట్‌ను ఫైల్ చేశారు. ఈ కేసుపై ప్రస్తుత నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్ పర్యవేక్షణలో ఆత్మకూరు రూరల్ సిఐ ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి, వెలుగోడు ఎస్ఐ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో వెలుగోడు పోలీసలు సరైన సాక్షాధారాలను కోర్టుకు సమర్పించగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు సివి.శ్రీనివాసులు వాదనలు వినిపించగా జిల్లా సెషన్స్ జడ్జి ఫోక్సో కోర్టు కర్నూలు వారు విచారణ అనంతరం ముద్దాయికి 20సంవత్సరాల జైలు, రూ.25వేలు జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. కోర్టుకు క్రమం తప్పకుండ సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా హాజరుపరిచేలా ప్రత్యేక చొరవచూపిన ఆత్మకూరు రూరల్ సిఐ ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి, వెలుగోడు ఎస్ఐ సురేష్, వెలుగు కోర్టు హెడ్‌కానిస్టేబుల్ పురుషోత్తమరావులను జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా ప్రత్యేకంగా అభినందించారు.


## 26న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ జాబ్ మేళా

నందికొట్కూరు,జూన్ 18,ప్రభాతవార్త: ఈ నెల 26న స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళాకు సంభంధించిన పోస్టర్లను నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో 10 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని కావున 10వ తరగతి,ఐటిఐ,డిప్లొమా,ఇంటర్, డిగ్రీ బిటెక్ మరియు పీజి పూర్తి చేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.



# వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక భరోసా

: టంగుటూరి శీనయ్య సహకారంతో కుటుంబాలలో వెలుగు. : పలుమార్లు శీనయ్య సేవలను గుర్తిచేసిన బీసీ ఇందిరా రెడ్డి



**బనగానపల్లె రూరల్, జూన్ 18, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న వారిని గుర్తించి ఆర్థిక భరోసా కల్పిస్తున్న టంగుటూరి శీనయ్య సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని బనగానపల్లె మండలం తహసిల్దార్ బత్తుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు పట్టణంలోని వాసవి భవనం నందు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సూచనల మేరకు రూ.. 50 వేల విలువచేసే చెక్కులను మండల తహసిల్దార్ బత్తుల నారాయణరెడ్డి, హై కోర్ట్ న్యాయవాది అల్లివుశెన్ చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బత్తుల నారాయణరెడ్డి మాట్లాడుతూ, పేదవారికి ప్రతి ఒక్కరు సహాయం అందిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని వారు చెప్పారు. మంచి కార్యక్రమం చేపడుతున్న టంగుటూరి శీనయ్య కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ..పేదల జీవితాలలో వెలుగు నింపుతున్న శీనప్యేదవారి జీవితాలలో వెలుగు నింపుతున్న శీనయ్యకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని హైకోర్టు న్యాయవాది అల్లి హుస్సేన్ పేర్కొన్నారు. సంజామల, కోవెలకుంట్ల మండలాల్లో తాము పెద్దాయనగా తమ గురువుగా శీనయ్యను భావించడం జరుగుతుందని, నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పరితపించే శీనయ్య ఆరోగ్యవంతంగా ఉండాలని వారి కుటుంబం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అల్లీ హుస్సేన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీచర్ నాగరాజు, భరతుడు, గాధం శెట్టి వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ్యం, బండారు ప్రకాష్, పిఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ, టంగుటూరి శీనయ్య తో పాటు పెండేకంటి కిరణ్, పెండేకంటి రమన్ సహకారం మరువలేనిది అన్నారు. వసుధా ఫౌండేషన్ సహకారంతో ఇప్పటివరకు శీనయ్య ఆధ్వర్యంలో కోటి రూపాయలకు పైగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. అలాగే పేద విద్యార్థులకు పుస్తకాలు తదితర సామాగ్రిని కూడా అందించడం జరిగిందని వారు గుర్తు చేశారు. పలుమార్లు వసుధ ఫౌండేషన్ సేవలను, శీనయ్య సేవలను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గుర్తుచేయడం జరిగింది. కార్యక్రమంలో యనకండ్ల ఖాదర్, లాయర్ నాగేంద్రారెడ్డి, కాసుల జంగం శెట్టి, సాదుకొట్టం వెంకటేష్, జోలపురం హరి, వంకధారా శేష ప్రసాద్, చెరువు పల్లె శరత్, కటికవానికుంట బాల రాజు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎల్ ఎల్ సి మరమ్మతు పనులు

: యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : 23 లక్షల నిధులు మంజూరు

**పెద్దకడబూరు, జూన్ 18, ప్రభాతవార్త:** ఎల్ ఎల్ సి తుంగభద్ర కాలువ కింద డిపి 77 78 చిన్న కాలువల మరమతు పనులు ఈనెల చివరిలోపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నరవ రమకాంత్ రెడ్డి జై రామాంజనేయులు కోరారు బుధవారం ఆయన ఎల్ ఎల్ సి కాలవను పరిశీలించారు కాల్వకు చేపట్టవలసిన మరమ్మతులు పనులు పై అధికారుల తో చర్చించారు కాలువకు నీళ్లు వచ్చే లోపల పనులు పూర్తి చేసి సకాలంలో రైతులకు నీరు అందించాలన్నారు అలాగే మరమతు పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు ఈ కార్య క్రమంలో మేస్త్రి ఓబులేష్ లస్కర్ లు తదితరులు పాల్గొన్నారు



# స్కూల్ కాంప్లెక్సులకు మెటిరీయల పంపిణీ



**చాగలమర్రి, జూన్ 18, ప్రభాతవార్త:** మండలంలోని చాగలమర్రి, చింతలచెరువు, పెద్దబోధనం, స్కూల్ కాంప్లెక్సుకు మెటీరియల్‌ను ఎంఇఓ అనురాధ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్సు సమావేశాల సమయాల్లో అవసరమైన బుక్స్, పేపర్లు, తదితర వస్తువులు అందజేశామన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు, తదతరులు పాల్గొన్నారు.

# గ్రామసమస్యలపై మండల అధికారులతో సమావేశం



**వెల్దుర్తి, జూన్18, ప్రభాతవార్త:** మేజర్ గ్రామపంచాయతీ అయిన వెల్దుర్తి పట్టణంలోని పలు సమస్యలపై మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మండల తెదేపా యువనాయకులు బుధవారం బొమ్మన రమాకాంత్‌రెడ్డి ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం అయ్యారు. ఎంపిడిఓ సుహాసినమ్మ, ఇఓఆర్డీ రవి కిశోర్‌తో వారు చర్చించారు. పట్టణంలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యపనులు, సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు తదితర సమస్యలపై చర్చించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత 4 నెలలుగా జీతాలు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. గ్రామపంచాయతీలో అక్రమాలు జరుగుతున్నాయని మండల అధికారులకు వారు ఫిర్యాదు చేశారు.

# డాబాల్లో.. (కల్తీ) మాయ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏ రోజుకారోజు కాకుండా ముందు రోజు మిగిలిపోయిన ఆహర పదార్థాలను నిల్వ ఉంచి మరుసటి రోజు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నారు. ఇక పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాల విషయానిక వస్తే వారాల తరబడి చికెన్, మటన్ నిల్వ చేసి విక్రయాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- నూనెలోనూ కల్తీ మయం..!**

ఎమ్మిగనూరు పట్టణంలోని శివ సర్కిల్ నందు ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన డాబాల్లో , హోటల్లో, రెస్టారెంట్లలో కల్తీ నూనెలను వినియోగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ నూనెతో తయారు చేసిన ఆహర పదార్థాలు తిన్న ప్రజలు , మందు బాబులు, భోజన ప్రియులు అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో వేలకు వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నాన్ వెజ్ హోటళ్లలో ఇష్టానుసారంగా కల్తీ నూనెలను వాడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో నూనె తయారి కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అయితే ఈ నూనె తయారి కేంద్రాల్లో కూడ నాణ్యత పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పెరిగిన ధరలకు పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాలు, పాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వహకులు తక్కువ ధరకు లభించే కల్తీ నూనెను వినియోగిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ కల్తీకి అడ్డుకట్ట వేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోతున్నారని భోజన ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు, స్థానిక మునిసిపల్ అధికారులు స్పందించి ఎమ్మిగనూరు పట్టణంలో డాబాల్లో జరుగుతున్న కల్తీ ఆహర పదార్థాలకు అడ్డుకట్ట వేసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఏవో వరప్రసాద్ రైతులకు అందించిన సేవలు అభినందనీయం..!

: బదిలీపై వెళ్లిన వరప్రసాద్ కు ఘన సన్మానం..

**పెద్దకడబూరు, జూన్ 18, ప్రభాతవార్త:** గత ఐదేళ్లుగా పెద్దకడబూరు మండలంలో వ్యవసాయ అధికారిగా పని చేస్తూ రైతులకు అందించిన ఏవో వరప్రసాద్ సేవలు ఎప్పటికీ మరువ లేమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శశిరేఖ వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు బొగ్గుల సోమన్న తాలూకా ఉపాధ్యక్షులు పుల్లయ్య మండల కార్యదర్శి రామన్న లు అన్నారు బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో బదిలీపై వెళ్లిన ఏవో వరప్రసాద్ కు టిడిపి వైసిపి నాయకులు ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు సంఘ నాయకులు శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు ఏ సమస్య వచ్చినా తన బాధ్యతగా భావించి రైతుల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేశారని అంతేకాకుండా ప్రభుత్వము అందించే సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ యంత్రాలు ఇన్పుట్ సబ్సిడీ ఎరువులు విత్తనాలు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో అందించారన్నారు ఆయన పనిచేసిన ఐదేళ్ల కాలంలో ఎక్కడ కూడా రైతులను విసిగించ కుండా రైతులకు చేసిన సేవలు అభినందనీయమన్నారు పెద్ద కడబూరు మండలానికి యోగా కొత్తగా బాధితులు తీసుకున్న సుజాత కూడా రైతులకు మెరుగైన సేవలందించాలని ఊరు కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్ హనుమంత్ రెడ్డి విజయ్ కుమార్ వైసిపి నాయకులు గజేందర్ రెడ్డి ఎల్లప్ప జర్నలిస్టు సంఘం నాయకులు కృష్ణమూర్తి ఏలియస్ లింగమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు



# శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్18, ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలో దాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించ బడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించ బడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.



# నాలుగు రోజుల వర్కుషాపుకు మంచి స్పందన లభిస్తోంది

**కర్నూలు విద్య, జూన్ 18, ప్రభాతవార్త:** యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా రాయలసీమ యూనివర్శిటిలో నిర్వహిస్తున్న నాలుగు రోజుల వర్కుషాపుకు మంచి స్పందన లభిస్తోందని వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు హర్షం వ్యక్తం చేశారు. యూనివర్శిటి సెంట్రల్ లైబ్రరీ వద్ద బుధవారం (మనసును పదును పెట్టుకోవడం, ఆత్మను బలోపేతం చేసుకోవడం నైపుణ్యాల కోసం యోగా)అనే అంశంపై జరుగుతున్న నాలుగు రోజుల వర్కుషాపులో భాగంగా రెండవరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత మేధో సంబంధితమైన విషయలతో పాటు భావోద్వేగాల నియంత్రణ, అధ్యాత్మికతకు సంబంధించిన అంశాలపట్ల అవగాహన కలిగి ఉండాలని నగరంలోని వివేకానంద కేంద్ర సంయోజకులు రవీంద్రా విదా ్యసంస్థల అధినేత జి పుల్లయ్య పిలుపునిచ్చారు. ఈమూడు అంశాలపై పట్టుసాధించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ నిరా ్మణానికి యోగా ఎంతగానో సహకరిస్తుందన్నారు. యోగాభ్యాసనం అనేది చిన్నతనంలోనే అలవాటు చేసుకోవాలని కర్నూలు వివేకానంద కేంద్ర ప్రముఖులు ఎస్ శివ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిడిసి మరియు ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య పివి సుందరానంద్, రీసర్చ్ స్టడిస్ డైరెక్టర్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి, వర్కుషాపు కో ఆర్డినేటర్ డాక్టర్ బి కవిత, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డా.పి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ డా.పి శివకిశోర్‌తో పాటు వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యామిత్ర కిట్ల పంపిణీ



**వెల్దుర్తి, జూన్18 ,ప్రభాతవార్త:** స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ప్రభుత్వం తరపున వచ్చిన రాధాక్రిష్ణ విద్యామిత్ర కిట్(స్కూల్‌బ్యాగ్‌ల)ను బుధవారం మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యార్థుల ఎదుగుదలకు అనేక పథకాలు తీసుకువచ్చారన్నారు. విదేశాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం ఖర్చుతో పంపే ఏర్పాట్లను తెదేపా ప్రభుత్వం హాయంలోనే చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ-2 రమేష్, హెచ్‌ఎం రాంనాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్ పట్ల చిన్నచూపు తగదు...

- ఎమ్మెల్యే హోదాలో ఉంటూ దళిత సర్పంచ్‌ను అవమానించడం బాధాకరం
- దళిత హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు



**ఆదోనిలీగల్, జూన్18, ప్రభాతవార్త;** దళిత సర్పంచ్ పట్ల చిన్నచూపు తగదని, ఎమ్మెల్యే హోదాలో ఉంటూ డాక్టర్ పార్థసారథి ధణాపురం గ్రామ దళిత సర్పంచ్‌ను అవమానించడం బాధాకరమని దళిత హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన ఎమ్మెల్యే పార్థసారథి కూటమి నాయకులతో కలిసి ధణాపురం పర్యటన సందర్భంగా ఆ గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను వేదిక మీదకు పిలవకుండా కూటమి సభ్యులు సమక్షంలో ఎమ్మెల్యే సర్పంచ్‌ను మీరు క్రిస్టియన్ అని చెబుతున్న సందర్భంలో పక్కనే ఉన్న టీడీపీ నాయకులు ఎస్సీ వర్గానికి చెందిన వారని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ అయినందుకే ఇక్కడికి రావడం లేదని చెప్పడం చాలా శోచనీయమన్నారు. ప్రథమ పౌరుడైన బీజేపీ కండువా వేసుకుని కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌పట్ల కుల వివక్ష చూపడం తగదన్నారు. ధణాపురం గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం రెండు గ్లాసుల పద్ధతి, అంటరానితనం ఉన్న సందర్భంలో సీపీఐ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు అనేక పోరాటాలు చేసి రూపుమాపించడం జరిగిందన్నారు. ఆ గ్రామంలో క్రైస్తవులు కాక హిందూ మాదిగలే అధికంగా ఉన్నారని, హిందూ బంధువులమని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే సమక్షంలోనే స్వయంగా బీజేపీ కండువా వేసుకున్న సర్పంచ్ పట్ల వివక్ష చూపడం ఏమిటని ప్రశ్నించారు. బహిరంగంగా ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలి

- ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్




**దేవనకొండ, జూన్18, ప్రభాతవార్త;** రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏఓ ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వేసవికాలంలో లోతు దుక్కులు దున్నుకోవాలని, చౌడు నేలలో జిప్సం ఎకరాకు నాలుగు బస్తాలు 50 కేజీలు వేసుకోవాలన్నారు. అనంతరం పత్తి పంటను పరిశీలించారు. 20 రోజుల సమయంలో వేపనూనె ఎకరాకు ఒక లీటర్ స్ప్రే చేసుకోవాలన్నారు. దీంతో ఆకుల కింద భాగం గుడ్లు ఎక్కువగా పడతాయని, స్ప్రే చేస్తే ఆ గుడ్లు పగిలిపోయి పురుగు వృద్ధి చెందదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉషారాణి, ఏఈఓలు రంగన్న, అబ్దుల్‌సలాం, సర్పంచ్ అరుణ్‌కుమార్, వీఏఏ సలీం, వీహెచ్‌ఏ బాషా, గ్రామరైతులు పాల్గొన్నారు.

# యోగాంధ్రను విజయవంతం చేయాలి



**గోనెగండ్ల, జూన్, 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశభవనం నందు మండలంలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర గా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. ఈ నెల 21న యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు. మండల కేంద్రమైన గోనెగండ్లలో జూన్ 21న యోగా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామాంజినేయులు, పలు గ్రామాల ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సామూహిక మరుగుదొడ్లు మంజూరు

**చాగలమర్రి, జూన్ 18, ప్రభాతవార్త** మండల వ్యాప్తంగా 20 సామూహిక మరుగుదొడ్లు మంజూరైనట్లు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జగ్గయ్య లు తెలిపారు. వారు బుధవారం చాగలమర్రి పట్టణంలో మరుగుదొడ్లనిర్మాణం కోసం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ క్రింద 20 మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.3లక్షలు వెచ్చిస్తున్నామన్నారు. మండలం లోని చాగలమర్రిలో 8, ముత్యాలపాడు 2, చిన్నబోధనం 2, మద్దూరు 2, తోడేళ్లపల్లె, నేలంపాడు, గొట్లూరు, పెద్దబోధనం, పెద్ద వంగలి, చిన్నవంగలి గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున సామూహిక మరుగుదొడ్లు నిర్మించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ ఆస్తుల పరిశీలన

**చాగలమర్రి, జూన్ 18, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్తులను జిలా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఇమ్రాన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రి పట్టణంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తులపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలమేరకు చాగలమర్రి పట్టణంలోని వివిధకాలనీల్లో 73 ఎకరాలు పరిశీలించామన్నారు. మొత్తం 200 ఎకరాల దాక వక్ఫ్‌బోర్డుకు చెందిన భూములు, స్థలాలు ఉన్నాయన్నారు. ఇవి అన్యాక్రాంతమై కబ్జాకు గురయ్యాయని ఫిర్యాదులు అందాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు అన్యాక్రాంతమైన స్థలాలను పరిశీలించామన్నారు. తుదినివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మద్దులేటి, వక్ఫ్‌బోర్డు ఆడిటర్ జాకీర్, ఇఓ తెహరాహుసేన్, విఆర్ఓలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొనా న్నరు.



# అంగన్‌వాడీ సమస్యల పరిష్కరించండి

**వెల్దుర్తి, జూన్17 , ప్రభాతవార్త:**



అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీవర్కర్లు, హెల్పర్లు వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు లలితమ్మ, చాందినీ, సుజాత, సంధ్యలు హాజరై తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో అందోళనలు ఉదృతం చేస్తామన్నారు. దాదాపు 40 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నటువంటి అంగన్‌వాడీలకు ప్రభుత్వాలు తక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వ పథకాలు రాకుండా తమను ప్రభుత్వ ఉద్యోగిగా చేర్చడం సమంజసం కాదన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అస్లంకు వారు ఏఐటియుసి నాయకులు మాధవస్వామి, అంగన్‌వాడీటీచర్లు, హెల్పర్లతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, రేణుక, ఈదమ్మ, వరలక్ష్మీ, లక్ష్మీ, కిషోర్,, షాహిదా, రజని, గంగ, సుమలత, షమీన, శిరీష ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్యసమావేశం

**రుద్రవరం, జూన్ 18, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన రుద్రవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాదాసీదాగా మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎంపిపి మబ్బుబాలస్వామి అధ్యక్షతన ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమావేవాని ఆయాశాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సరైన సమయానికి హాజరు కాకపోవడంతో సాదాసీదాగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సర్వసభ్యసమావేశంలో ఆయాశాఖలకు చెందిన అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

- విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి - ఎంఈఓ మొయినుద్దీన్

**మంత్రాలయం, జూన్18, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యారు ్థకు ఎంఈఓ మొయినుద్దీన్, రాఘన్న చేతులమీదుగా బుధవారం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన పాఠ్య పుస్తకాలతో చక్కగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హంపయ్య, టీడీపీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు వరదరాజు, స్కూల్‌కమిటీ చైర్మన్ సతానియేలు, వెంకటేష్, కమ్మరి నరసింహులు, రఘు తదితరులు పాల్గొన్నారు.



# తుంగభద్ర నదీ తీరాన యోగాంధ్ర కార్యక్రమం..

- పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రం సన్నిధిలో యోగా చేయడం అదృష్టం



**మంత్రాలయం, జూన్18, ప్రభాతవార్త;**
తుంగభద్ర నది తీరాన పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రాన ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ తెలిపారు. బుధవారం ఉదయం పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వారి సౌజన్యంతో ఆదోని సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా మాసోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదోని సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన మంత్రాలయం సన్నిధిలో యోగా చేయడం ఒక అరుదైన అదృష్టమన్నారు. ప్రతిఒక్కరూ రోజువారి జీవనంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. మారుతున్న జీవనశైలిలో ఒంటరితనం, ఒత్తిడి ఎక్కువగా ఉండడం వల్ల అనారోగ్యం వచ్చే అవకాశలు ఉంటాయన్నారు. వాటిని నియంత్రణ చేసేందుకు యోగా మంచి సాధనమన్నారు. అందుకుగానూ మనం మన జీవనశైలిలో యోగాను ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో హ్యాపీ లివింగ్‌లో భాగంగా యోగా ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రతిరోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యమైన జీవితంతో జీవించాలని కోరారు. మంత్రాలయం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుబుదేంద్రతీర్థులు స్వామివారు మాట్లాడుతూ యోగా యావత్‌మానవాళికి సంబంధించిన ప్రక్రియ అన్నారు. ప్రతిఒక్క జీవి ఆయుష్సు నియంత్రించుకోవడానికి యోగా అవసరమన్నారు. కొన్ని వేళ వందల సంవత్సరాల క్రితం రుషులు, మునులు ఆచరణ చేయడం ద్వారా ఆయుష్సును పెంచుకున్నారన్నారు. వారి ఆచరణలను ప్రధానమంత్రి వర్యులు నరేంద్రమోదీ, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తీసుకుని ప్రతిఒక్క మానవాళి జీవిత ఆరోగ్య ఆయుష్సును పెంపొందించడం కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భారతదేశ సంస్కృతిని విశ్వ ప్రపంచానికి తీసుకెళ్తున్న గొప్ప కార్యక్రమం యోగా కార్యక్రమమని చెప్పారు. యోగా చేయడం ద్వారా శరీరాన్ని, శ్వాసని, అవయవాలను, మనస్సును ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చున్నారు. ప్రజలందరూ యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం ఆయుష్ డాక్టర్స్ ప్రసాద్, మునిస్వామి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, యోగా మాస్టర్స్‌కు ఆదోని సబ్‌కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మఠం మేనేజర్ శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, పర్యాటకశాఖ అధికారి విజయ, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :**
రైతులు పండించిన పంటకు ధరను నిర్ణయించే స్థాయికి ఎ ఎదగాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆకాంక్షించారు. బుధవారం వ్యవసాయయాంత్రీకరణ క్రింద చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీను విడుదల చేశారు. కలెక్టరేట్‌లో వ్యవసాయాంత్రీకరణ, సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ పథకం క్రింద వ్యవసాయ పరికరాల యంత్ర పంపిణీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి లభ్యత, నల్లరేగడిభూములు జిల్లాలో అధికంగా ఉన్నాయన్నారు. రైతులు అవసరమైన మేరకే నీటిని వినయోగించాలని సూచించారు. వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ డ్రోన్స్ వినియోగించడం ద్వారా సమయన్ని ఆదా చేసుకోవచ్చునన్నారు. బిపిటి నంద్యాల సన్నవరి పండిస్తున్న సందర్భంగా రైతులు తొందరపడి విక్రయించకుండ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ధర వచ్చేవరకు నిల్వచేసుకోవాలన్నారు. ఇందుకు మార్కెటింగ్‌శాఖ 145గోడౌన్లు ఏర్పాటు చేసిందన్నారను. ఒకే పంట వేయకుండ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నంద్యాలరకం యాపిల్ పండు మార్కెట్‌లోనికి వచ్చే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. జపాన్ దేశంలో పండించే మియా జాకీ మామిడిపంట అక్కడ చెట్టుకు ఆరు కాయలు కాస్తే మన వాతావరణంలోవందకాయలు కాస్తుందన్నారు. కల్తీ, నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో లక్షమంది కౌలురైతులకు సిసికార్డులు మంజూరుకు చర్యలు తీసకుంటున్నామన్నారు. కౌలు రైతులకు పండించిన పంట ఆధారంగా ఈ ఏడాది 20శాతం రుణాలు అదనంగా మంజూరు చేసేలా ఆదేశాలు జారీచేశామన్నారు. రైతు కుటుంబాల సంక్షేమానికి సహాయసహకారలు జిల్లా యంత్రాంగం అందజేయడంతో పాటు రాష్ట్రానికి వివరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ, సహాయవ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగాందినోత్సవంపై సిఎస్ కాన్ఫరెన్స్



**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఎపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాలు నుంచి బుధవరాం సాయంత్రం అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి, జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్‌లు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ మరియు యూటిజింగ్ లాంటి కార్యక్రమాలు ఉండరాదు

- సిఐ రమేష్ బాబు



**కొలిమిగుండ్ల, జూన్ 18, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మరియు మోడల్ స్కూల్ బుధవారం సిఐ రమేష్ బాబు విజిట్ సందర్భంగా స్కూల్స్, కళాశాలలు ఓపెన్ చేసినందున ర్యాగింగ్ మరియు యూటిజింగ్ లాంటి కార్యక్రమాలు ఉండరాదని ఈసందర్భంగా ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద, బస్‌స్టాప్ వద్ద, హోటల్స్ వారికి, షాపుల వారికి స్కూల్ మరియు కళాశాల విద్యార్థులు వెళ్లు వచ్చు సమయంలో అనవసర వ్యక్తులకు షాపుల వద్ద ఉంచుకోదరాదని హోటల్స్ యజమానులకు హెచ్చరించడం జరిగింది.

# మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబుకు కీలక బాధ్యతలు



**నంద్యాల, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి**
తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలకు బనగానపల్లె నియోజకవర్గ బూత్ ఇంచార్జిలు, మండల కన్వీనర్‌లు, గ్రామకమిటీలు, క్లస్టర్ ఇంచార్జిల నియామకానికి పరిశీలకుడిగా నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లిహరిబాబును తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది. ఈయన నియామకంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యరక్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తుగ్గలి తహాసిల్దార్‌గా ఎస్.రవికుమార్

**తుగ్గలి, జూన్ 18, ప్రభాతవార్త:** తుగ్గలి మండల తహాసిల్దార్‌గా ఎస్.రవికుమార్ బుధవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న రమాదేవి మంత్రాలయం మండలానికి బదిలి అయ్యారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన తహాసిల్దార్‌ను డిప్యూటి తహాసిల్దార్ సుదర్శనం, సీనియయర్ అసిస్టెంట్లు సుధాకర్‌రెడ్డి, రాముడు, ఆర్.ఐ.వెంకటరాముడు, మండల సర్వేర్ సుధాకర్, విఆర్వోలు, విఆర్ఏలు మరాత్యాద పూర్వకంగా కలిసి శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తహాసిల్దార్ మాట్లాడుతు గతంలో ఇక్కడే పని చేశానని ఈ ప్రాంతంపై పూర్తిగా అవగాహన ఉందని ప్రజా సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# నిధులు విడుదల అవుతున్నాయి గృహానిర్మాణాలు పూర్తి చేయాండి



**గోనెగండ్ల, జూన్, 18, ప్రభాతవార్త**
గత ప్రభుత్వంలో నిధులు అందక నిలిచిపోయిన గృహాలకు ఈ ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంది కావున త్వరగా పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేసుకోవాలని తహశీల్ధార్ రాజేశ్వరి. హౌసింగ్ డీఈ ప్రసాద్, హౌసింగ్ ఏఈ షేక్షావలి కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాల అవరణం లో నిలిచిపోయిన గృహాలను విద్యుత్‌లైన్‌లు, రోడ్లను వారు పరిశీలించారు. గృహానిర్మాణాలను మద్యలోనే నిలిచివేసిన లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం గతంలో హౌసింగ్ స్కీం కింద మంజూరై సగంలో నిలిచి పోయిన ఇండ్ల నిర్మాణం కోసం అదపున నిధులను విడుదల చేస్తుంది. ఇండ్ల నిర్మాణ పనులకు వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. గత ంలో ప్రభుత్వం గృహాలు మంజూరు అయ్యాయి. అందులో ఎన్ని నిర్మాణ పనులు పూర్తి ఆయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని హౌసింగ్ అధికారులను తహశీల్ధార్ రాజేశ్వరి అడిగారు. గతంలో గోనెగండ్ల మండలంకు 1176 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 443 గృహానిర్మాణ పనులు పూర్తి అయ్యాయి .మిగతావి పలు రకాల స్టేజిల దగ్గర నిలిచిపోయాయని తెలిపారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారునికి ప్రభుత్వ నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు మంజూరు అయ్యేవని అయితే ఆ పాత బిల్లుతో పాటు ఆదనంగా బీసీ, ఎస్సీలకు మరో రూ.50వేలు, ఎస్టిలకు రూ.75వేలు విడుదల చేస్తున్నట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. ఇప్పటికే మండలంలో 139 మంది లబ్దిదారులకు అదనపు బిల్లు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. కావున లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మోడీ పాలనలో విప్లవాత్మక మార్పులు: బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి..

- అందరి సంక్షేమమే ప్రధాని మోడీ ధ్యేయం..
- కోసిగిలో భాజపా 11 ఏళ్ల సుపరిపాలన దినోత్సవం..



**కోసిగి, జూన్ 18, ప్రభాతవార్త :**
ప్రధాన నరేంద్రమోడీ సారథ్యంలో దేశంలో వేగంగా అభివృద్ధి జరిగిందని, ముఖ్యంగా మోడీ పాలనలో విప్లవాత్మక మార్పులు వచ్చి అందరికి సంక్షేమం అందిందని భారతీయ జనతా పార్టీ మంత్రాలయం నియోజక వర్గ కన్వీనర్ నల్లగౌను విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.. బుధవారం కోసిగిలో మండల బిజెపి అధ్యక్షులు గౌళ్ల వీరారెడ్డి అధ్యక్షతన మోడీ 11 ఏళ్ల సుపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీనాయుడు పాల్గొన్నారు.. ముందుగా ప్రధాని మోడీ 11 ఏళ్ల సుపరిపాలనపై ప్రత్యేకసమావేశం నిర్వహించారు.. అనంతరం మొక్కలను నాటి వాటిని ప్రధాని మోడీకి అంకితం చేసారు.. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సరిగా 11 సంవత్సరాల క్రితం దూరదృష్టి కలిగిన ఒక నాయకుడు మోడీ భారత రాజకీయాలో అతి పెద్ద సింహాసనాన్ని అధిష్టించారనా న్నరు.. ఆనాడే ప్రధానికిగా దేశంలో ఒక కొత్త శకం ప్రారంభమై దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు.. ఈ 11 ఏళ్లలో ప్రధానిగా మోడీ సాహసోపేతమైననిర్ణయాలు తీసుకోవడంతో పాటు తన ప్రజా సంక్షేమ విధానాలతో దేశం యొక్క దిశ-దశను కూడా మార్చి దేశంలోనే విప్లవాత్మక మార్పులకు పిలుపిఇచ్చాని కొనియాడారు.. ప్రధాన మంత్రిగా చేపట్టిన 11 ఏళ్ల సుపరిపాలన దివాస్‌ను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందనా న్నరు.. దేశ పరిపాలనలో 11 ఏళ్ల పాటు అవిరాళంగా కృషి చేసి ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనం మోడీదేనన్నారు.. ఈ సందర్భంగా తల్లికివందనం కింద ప్రతి కార్యకర్త ఇంటి దగ్గర ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు తాము ఈ రోజు ఇక్కడ మొక్కలను నాటడం జరిగిందన్నారు.. ముఖ్యంగాఏప్రిల్ నెలలో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా మోడీ ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదుల స్థావరాలుధ్వంసమయ్యేలా చేసారన్నారు.. ఇక రానున్న స్థానిక సంస్థల ఎని న్నకల్లో సర్పంచ్ అలాగే ఎంపిటీసీలకు పోటీ చేసేందుకు సిద్దంగా ఉండాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజక వర్గ కో కన్వీనర్ చిన్న ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి బుల్లి లక్ష్మన్న, సీనియర్ నాయకులువందగల్లు తిక్కయ్య, బండేష్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనా న్నరు..

# లక్ష్యంతో ఉన్నత స్థానాలు అధిరోహించండి : బీసీ రాజారెడ్డి

: పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా నగదు పురస్కారాలు

: ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ. 3 లక్షల నగదు ప్రోత్సాహ బహుమతులు



**బనగానపల్లె రూరల్ (జూన్ 180) ప్రభాతవార్త:**
విద్యార్థులు మంచి లక్ష్యంతో ముందుకు సాగి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికం అడ్వైజరి మెంబర్, అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. 202425 పదో తరగతి ఫలితాల్లో బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించి ప్రథమ స్థానం సాధించిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు నగదు బహుమతి, సన్మాన కార్యక్రమాన్ని బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేశారు. ముందుగా కళాశాల వద్దకు చేరుకున్న బీసీ రాజారెడ్డికి విద్యార్థులు , అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బనగానపల్లె, కోవెలకుంట్ల , అవుకు , సంజామల , కొలిమిగుండ్ల మండలాలకు సంబంధించి పదోతరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల నగదు బహుమతి తో పాటు మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు నా తల్లిదండ్రులు కీ.శే. బీసీ గుర్రెడ్డి , బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రతిభా నగదు పురస్కారాలు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడంతోపాటు విద్యకు పేదరికం అడ్డు రాకూడదు అన్న సంకల్పంతోనే ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చదువుకోవాలనే తపన ఉన్నవారికి పేదరికం ఎప్పటికీ అడ్డు కాదన్నారు. కొలిమిగుండ్ల మండలంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన గంధం "చంద్రుడు" ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఐఏఎస్ అయ్యాడని, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ వైవీ రెడ్డి, ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండ విశ్వేశ్వరయ్య, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి ఎంతోమంది మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. చదువు కటిక పేదరికాన్ని సైతం దూరం చేయడంతో పాటు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. చదువు... సమాజంలో గౌరవంతోపాటు హోదాను తెస్తుందన్నారు. చదువుకోవాలనే తపన ఉన్నవారికి పేదరికం ఎప్పటికీ అడ్డు కాదు. కనీస వసతులు లేని కాలంలో కిరోసిన్ బుడ్డి వెలుగుల్లో చదువుకొని ఎంతోమంది విజ్ఞానవంతులుగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అలాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. కానీ వేగంగా మారుతున్న కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాల్సిన యువత తప్పటడుగులు వేస్తూ భవిష్యత్తును అంధకారంలో నెట్టి వేసుకుంటుండటం బాధ కలిగిస్తోందన్నారు. చాలా మంది సెల్ ఫోన్ కు బానిసలుగా మారి ఎంతో విలువైన సమయాన్ని వృధా చేసుకుంటుండటం ఆందోళనకరమన్నారు. భావి భారత పౌరులుగా ఎదగాల్సిన యువత పెడదారిపట్టి చెడు మార్గాల వైపే ఎక్కువ పయనిస్తుండటం విచారకరమన్నార. నిరుపేదరికంలో పుట్టడం తప్పు కాదు... కానీ నిరుపేదగా మరణించడం తప్పనే విషయం నేటి యువత ముఖ్యంగా తెలుసుకోవాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏది లేదని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి, ఇంటర్ మీడియట్ ఎంతో కీలకం. వారి భవిష్యత్ దశ, దిశ మార్చేది ఈ సమయంలోనే. కీలక సమయంలో విద్యార్థులు తప్పటడుగులు వేయకుండా క్రమశిక్షణతో చదివి విజ్ఞానవంతులుగా ఎదిగి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. విద్యార్థులు, యువతకు జ్ఞానంతో పాటు లోకజ్ఞానం ఎంతో అవసరం. లోకజ్ఞానం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదగాలన్నారు. వ్యాపార, వృత్తి పరమైన రంగాల్లో రాణించేందుకు బాటలు వేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎంతో నమ్మకం పెంచుకొని కలలు కంటుంటారనీ, వారి ఆశలను అడియాశలు చేయకుండా తల్లిదండ్రుల కలలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలదేనన్నారు. పేద విద్యార్థుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న వసతులు, అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. ప్రముఖ జ్యోతిస్కులు వెంకటరాముడు వ్యాఖ్యాతగా వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఐవి పక్కకిరా రెడ్డి ఎంఈఓ స్వరూప , జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రాజిక , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో మోస్తారు వర్షాలు



**కొత్తపల్లె, జూన్ 18, ప్రభాతవార్తః**
కొత్తపల్లె మండలంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఎం లింగాపురం, బావాపురం, వీరాపురం, బండినాయినిపాలెం, గువ్వలకుంట్ల గ్రామాలతో పాటు కొత్తపల్లె మండల కేంద్రంలో మోస్తారు వర్షం కురిసింది. ఈ చిన్నపాటి వర్షానికి కొత్తపల్లె నుంచి గువ్వలకుంట్ల వెళ్లె రహదారిలో నీరు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారికి ఇరువైపు కాల్వలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# బిల్లులు చెల్లించని పరిశ్రమలకు నోటీసులు జారీ

- విద్యుత్ సరఫరా నిలిపివేత



**వెల్దుర్తి, జూన్18 ,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రామ సమీపంలో గల విద్యుత్ బిల్లులు చెల్లించని పరిశ్రమలకు బుధవారం కర్నూలు విద్యుత్‌శాఖ ఏఏఓ శ్యామ్‌నాయక్, డిటి రాజేశ్వరి ఆర్.ఆర్.చట్టం అమలుకు రెడ్ నోటీసులు జారీ చేసి వాటికి అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌టీ కింద 3 సర్వీసులకు రూ38,59,985 రుపాయలు, 11 సర్వీసులకు 14,87,328 రుపాయలు పదేళ్లుగా పరిశ్రమల యజమానులు విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందన్నారు. అక క్కడ ఉన్న పరిశ్రమలను వారు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వెల్దుర్తి లైన్‌మెన్ వీరయ్య ఉన్నారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోంది

- మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబాల

**వెలుగోడు, జూన్ 18, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన నడుస్తోందని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో టిడిపి నాయకులు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకొని దాచుకోవడానికి ఉన్నారని వైసీపీ నియోజకవర్గ నాయకుడు అంబాల తిరుపంరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాబు నమ్మకద్రోహంపై సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ కో అప్సన్‌మెంబర్ ఇలియాస్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సాధ్యం కాని హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అన్ని విధాలుగా చంద్రబాబు నాయుడు నమ్మక ద్రోహం చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయక మహిళలకు, నిరుదోృగులకు, రైతులకు చంద్రబాబు నాయుడు మోసగించారన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను కాపీ చేసి పేర్లుమార్చారే తప్ప ఈప్రభుత్వంలో పథకాలు తీసుకురాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు మంచి పనులు అందించాలని వారన్నారు. కార్య క్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, మండల యూత్ ప్రసిడెంట్ షంషిర్ అలీ, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు ఏసురత్నం, సుదర్శనం, గోవింద్, గోవర్ధన్‌రెడ్డి, మండల వైస్ ప్రసిడెంట్ శంకర్ నాయక్, మోత్కూర్ మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, తెలుగు రమణ, జె వలి, కాటిపోగు

